జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 08-5-2025 పేజీలు : 8

# ఎల్ఆర్ఎస్ గడువు మరోసారి పొడిగింపు

పెద్దపల్లి : లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. నాలుగో సారి గడువు పొడిగిస్తూ ఈ నెలాఖరు వరకు ప్రభుత్వం మరో అవకాశాన్ని ఇచ్చింది. అన?ధికారిక లే అవుట్లలో కొనుగోలు చేసిన ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేం దుకు ప్రభుత్వం ఇరవై ఐదు శాతం రాయితీ ప్రకటిం చినా ఆశించిన మేరకు దరఖాస్తుదారుల నుంచి స్పం దన రావడం లేదు. మొదట మార్చి నెలాఖరు వరకు గడువు విధించగా, దానిని ఏప్రిల్ 30 వరకు, ఆ తర్వాత ఈ నెల 3 వరకు పొడిగించినప్పటికీ, సాంకేతిక సమస్యల వల్ల కొన్ని ప్లాట్లు క్రమబద్ధీకరణ జరగలేదు. మున్సిపల్ అధికారుల ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు గడువు పొడిగించింది.జిల్లాలో ఇప్పటి వరకు 6,393 మంది తమ ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లించారు. తద్వారా ప్రభుత్వానికి 25 కోట్ల 27 లక్షల ఆదాయం సమ కూరింది. మార్చి నెలాఖరు వరకు 4,892 మంది తమ ప్లాట్లకు క్రమబద్ధీకరించుకోగా, ప్రభుత్వానికి 17 కోట్ల 45 లక్షల రూపాయల ఆదాయం సమకూరింది. నెల రోజుల్లో 1501 మంది తమ ప్లాట్లను క్రమబద్ధీకరిం చుకోగా 7 కోట్ల 82 లక్షల ఆదాయం పెరిగింది. సాం కేతిక సమస్యల కారణంగా కొందరు ఎల్ఆర్ఎస్ చెల్లిం చలేక పోతున్నారు. మార్చి నెలాఖరు వరకు గడువు ఉన్నప్పుడు అధికార యంత్రాంగం విస్తృత ప్రచారం చేయడం వల్ల కొందరు ముందుకు వచ్చారు. ఏప్రిల్ నెలాఖరు వరకు ప్రభుత్వం గడువు పెంచిన తర్వాత సంబంధిత అధికారులు ఎల్ఆర్ఎస్‌పై ప్రచారం చేయలేక పోయారు.

మిగతా 8లో...




# త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

2 లో..



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే 07 :- జిల్లాలో ఎక్కడా త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వేసవి కాలంలో త్రాగు నీటి సరఫరా పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# ట్రైన్ కింద పడి యువకుని ఆత్మహత్య

2 లో..



# త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే 07 :-** జిల్లాలో ఎక్కడా త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వేసవి కాలంలో త్రాగు నీటి సరఫరా పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మిషన్ భగీరథ సోర్స్ గా త్రాగు నీటి సరఫరా చేయాలని, అనవసరంగా బోర్లు వేయవద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇతర నీటి వనరుల పై ఆధారపడాలని అన్నారు. త్రాగు నీటి కోసం పంచాయతీ వద్ద అందుబాటులో ఉన్న నిధుల అత్యవసరంగా వాడుకోవాలని అన్నారు.వేసవి కాలంలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ త్రాగు నీటి ఇబ్బందులు వచ్చినా ఎంపీడీవోలు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకలకు దూరం

**-గంగుల కమలాకర్**




**కరీంనగర్ బ్యూరో, మే 07, (ప్రజాజ్యోతి):** ప్రస్తుతం మన భారతదేశ సరిహద్దులలో టెర్రరిజం అంతం చేయడానికి ఆపరేషన్ సింధూర్ ద్వారా నిన్న జరిగిన సైనిక చర్యకు మనం పూర్తిస్థాయిలో సైనికులకు బాసటగా నిలవవలసిన అవసరం ఉంది. వారి లక్ష్యసాధనలో వారికి మనో ధైర్యం కల్పించి విజయం చేకూరాలని ఆపద్బాంధవుడు ఏడు కొండల వేంకటేశ్వర స్వామిని వేడుకుంటున్నాను.ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించుటకు మనం ప్రభుత్వానికి అండగా నిలవాలి ఎటువంటి విపత్కర పరిస్థితుల కైనా సిద్ధంగా ఉండాలని కోరుతున్నాను.ఈ సందర్భంలో నేడు నా జన్మదినం పురస్కరించుకొని కరీంనగర్ నియోజకవర్గంలో బారాస కార్యకర్తలు గాని నా యొక్క అభిమానులు కానీ ఎటువంటి వేడుకలు నిర్వహించవద్దని కోరుతున్నానాని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.వీలైతే రక్త శిబిరం నిర్వహించి రక్త సేకరణ చేయాలని కోరుచునన్నారు.

# కరీంనగర్ రూరల్ సిఐ గా నిరంజన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**కరీంనగర్ క్రైం,మే 07,ప్రజాజ్యోతి:** కరీంనగర్ రూరల్ సిఐ గా ఎ.నిరంజన్ రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు రూరల్ సిఐ గా పని చేసిన ప్రదీప్ కుమార్ ఐజి కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి,ఈ సందర్భంగా సిఐ ఎ.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు చేపడతామన్నారు.శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తానని గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సిఐకి టౌన్ ఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# వైభవంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం




**కొనరావుపేట: మే.7(ప్రజా జ్యోతి):** మర్తన్నపేట గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 25 వ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు అనంతరం భక్తులు శ్రీ స్వామివారికి ఓడి బియ్యం సమర్పించారు ఈ కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి ప్రభాకర్ గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా కేతిరెడ్డి జగన్ రెడ్డి రామచంద్ర%శీ% రవి తదితరులు పాల్గొన్నారు.

# పర్మిట్ రూమ్ అశుభ్రతపై మద్యం ప్రియుల ఆగ్రహం

**- నిర్వాహకుడి దురుసు ప్రవర్తన**

**- పర్మిట్ రూములపై ఎక్సైజ్ శాఖ మౌనం..**

**రామగిరి :**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని ఓ వైన్ షాపుకు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూము పరిస్థితి ఘర్షణకు ఆజ్యం పోసిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. పర్మిట్ రూమ్‌ను సందర్శించిన పలువురు మద్యం వినియోగదారులు శుభ్రత లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని సదరు బ్రాందీ షాపు పర్మిట్ రూం నిర్వాహకుడునీ అడుగగా దురుసుగా ప్రవర్తించినట్లు తెలిసింది."రోజుకు రూ.1400 చెల్లించి ఈ పర్మిట్ రూమ్‌ను నిర్వహిస్తున్నా. శుభ్రత విషయంలో బాధ్యత మాది కాదు" మీ సమస్య ఏదైనా ఉంటే బ్రాందీ షాప్ యజమానులను అడగండనీ ఆవేశాన్ని ప్రదర్శించినట్లు సమాచారం. పర్మిట్ రూమ్ నిర్వహణకు రోజుకు రూ.1400 చొప్పున వసూలు చేస్తున్న బ్రాండ్ షాప్ నిర్వాహకులు ఈ విషయంలో మాత్రం అక్కడి వాస్తవ పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. నియమాల ప్రకారం పర్మిట్ రూముల్లో మాంసాహార పదార్థాలు, విడి ఆహార పదార్థాలు విక్రయించరాదు. అయినా, పర్మిట్ రూముల్లో ఈ నియమాలకు నీళు ్ళొదిలి విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయి. పర్మిట్ రూమ్‌ల ద్వారా లక్షలాది రూపాయలు వసూలు చేస్తు, నిబంధనను పాటించాని వైన్ షాపులపై ఎక్సైజ్ శాఖ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మద్యం ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయం లభిస్తున్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములను నిర్వహిస్తూ, వినియోగదారులకు కనీస సదుపాయాలు కల్పించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై స్పందించాల్సిన ఎక్సైజ్ సీఐనీ బుధవారం సంప్రదించడానికి ప్రయత్నించినా, ఆయన అందుబాటులోకి రాలేదు.

# జర్నలిస్టు రాజశేఖర్ కుటుంబానికి పరామర్శ..



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే 7 :** సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ ను సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్, ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ లు పరామర్శించారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చినరాత్ పల్లి గ్రామంలో నిర్వహించిన రాజశేఖర్ పితృమూర్తి రాజమల్లు దశదిన కర్మలకు పెద్దపల్లి జిల్లా సమతా సైనిక దళ్ నాయకులతో కల్సి హాజరై బందెల రాజమల్లు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బందెల రాజశేఖర్ కుటుంబంలో గడచిన నాలుగు నెలల మాసంలో రాజశేఖర్ యాక్సిడెంట్లో అతడి కాలు కోల్పోవడమే కాకుండా తన తల్లి గుండె జబ్బుతో బాధపడడం, ఇంతలో వారి తండ్రి మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రతి మనిషి పుట్టుట, గిట్టుట సహజం అని, ఆ మధ్యన చేసిన మంచి మాత్రమే చిరస్తాయిలో నిలుస్తుందని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ మొక్కవోని ధైర్యంతో ముందుగు సాగుతున్న రాజశేఖర్ కుటుంబానికి మరింత ధైర్యం నిండాలని , వారి తండ్రి ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్, గూడూరు లవన్ కుమార్, చందనగిరి శివప్రసాద్ , ధార శంకర్, రవి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



**చొప్పదండి,మే7(ప్రజాజ్యోతి):**చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ సమీపంలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్తంభానికి కింద తుప్పు పట్టి పెద్ద రంధ్రం ఏర్పడింది. ఏ క్షణాన కూలుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోయారు. గాలి అధికంగా వీచినప్పుడు సమీప ప్రజలు భయానికి గురి అవుతున్నారన్నారు. విద్యుత్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కాగా తక్షణమే తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన స్తంభానికి కనెక్షన్ ఇవ్వాలని జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దొంతిసారపు సంపత్ డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా ప్రభుత్వ విద్యార్థినిల విజయ కిరీటం



**రామగిరి, మే 7 (ప్రజాజ్యోతి) :**
ప్రైవేట్ పాఠశాలల్లోనే ఉత్తమ ఫలితాలుంటాయని భావించే వారి అభిప్రాయాలను ఖండిస్తూ, కల్వచర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఆదర్శంగా నిలిచారు. అత్యున్నత మార్కులతో మెరిసిన ఈ విద్యార్థినిలను మంగళవారం ఘనంగా సన్మానించారు. వీ.రిషిత 547, ఏం.ప్రత్యూష 546, ఏం.మనశ్విత 525, జె.తేజస్విని 505 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినీలకు సన్మాన కార్యక్రమం నిర్వహించి, శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కష్టపడితే విజయాలు మన సొంతమవుతాయి. కర్నూలు జిల్లా ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఈ విద్యార్థినిలు ప్రైవేట్ పాఠశాలలకే దీటుగా తమ ప్రతిభను చాటారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమంగా నిలవగలవని ఈ ఫలితాలు స్పష్టంగా సూచిస్తున్నాయి" అని తెలిపారు. విద్యార్థినిల తల్లిదండ్రులు తమ పిల్లలు సాధించిన విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఘనత ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను మరింత పెంచిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, గ్రామ కార్యదర్శి శ్రీధర్, హెడ్ మాస్టర్ శోభన్ రావు, లయన్స్ క్లబ్ డైరెక్టర్ మేకల మారుతి యాదవ్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్, మైలగని రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు స్వప్న కి సన్మానం



**జమ్మికుంట, మే07( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా నూతనంగా నియామకం అయిన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం కి చెందిన తోట స్వప్న కి యువజన కాంగ్రెస్ కార్యాలయంలో బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.. అనంతరం వారు మాట్లాడుతూ... జమ్మికుంట మండలం లో గ్రామ గ్రామాలు తిరిగి ఎక్కువ మంది మహిళలను కాంగ్రెస్ పార్టీ లో సభ్యులుగా చేర్చి పార్టీ బలోపేతానికి కృషి చేశారాని తెలిపారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కమిటీ జనరల్ సెక్రెటరీ చైతన్య రమేష్, సంధ్యా నవీన్, సెక్రటరీ సజ్జు అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు నాగమణి, ప్రధాన కార్యదర్శి అజయ్, కార్యదర్శులు గొడుగు మానస, రోమాల రాజ్ కుమార్, పాతకాల రమేష్, మండల కమిటీ ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మహేష్, కార్యదర్శులు రవి, అజయ్, ప్రవీణ్, జావీద్, శ్రీకాంత్, భాను, పవన్ పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం తో భూ సమస్యల పరిష్కారం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**

**మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**

**సుల్తానాబాద్ లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన**

**భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -07:**
ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో గ్రామాలలో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కోర్టు కేసులు, కుటుంబ వివాదాలు మినహాయించి మిగిలిన అన్ని రకాల భూ సమస్యలకు భూ భారతి చట్టం పరిష్కారం చూపుతుందని అన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు.చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు.

గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం పట్ల సామాజిక మాధ్యమాలలో విష ప్రచారాలు, తప్పుడు వీడియోలను సర్క్యులేట్ చేస్తున్నారని, వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. గతంలో ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్తాన్ దేశానికి 13 రోజుల వ్యవధిలో గుణపాఠం నేర్పించి 93 వేల పాక్ ఆర్మీని స్వాధీనం చేసుకుని ప్రత్యేకంగా బంగ్లాదేశ్ దేశాన్ని సృష్టించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రస్తుత యుద్ధ వాతావరణం ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు పట్ల ఎటువంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ కింద ఏకకాలంలో 20 వేల కోట్ల పైగా నిధులను విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారుల ఎంపిక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పారదర్శకంగా వస్తుందని ఎక్కడ పైరవీలకు ఆస్కారం లేదని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల, సన్న బియ్యం పంపిణీ, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు.

రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల అందిస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, తహసీల్దార్ రామచందర్ రావు,రైతులు, ప్రజాప్రతినిధులు ,వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం తో భూ సమస్యల పరిష్కారం

**ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**సుల్తానాబాద్ మే 7 (ప్రజా జ్యోతి):**
ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో గ్రామాలలో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కోర్టు కేసులు, కుటుంబ వివాదాలు మినహాయించి మిగిలిన అన్ని రకాల భూ సమస్యలకు భూ భారతి చట్టం పరిష్కారం చూపుతుందని అన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాదా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, పెండింగ్ సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు.చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు.వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం పట్ల సామాజిక మాధ్యమాలలో విష ప్రచారాలు, తప్పుడు వీడియోలను సర్క్యులేట్ చేస్తున్నారని, వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. గతంలో ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్తాన్ దేశానికి 13 రోజుల వ్యవధిలో గుణపాఠం నేర్పించి 93 వేల పాక్ ఆర్మీని స్వాధీనం చేసుకుని ప్రత్యేకంగా బంగ్లాదేశ్ దేశాన్ని సృష్టించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రస్తుత యుద్ధ వాతావరణం ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు.పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు పట్ల ఎటువంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ కింద ఏకకాలంలో 20 వేల కోట్ల పైగా నిధులను విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పారదర్శకంగా వస్తుందని ఎక్కడ పైరవీలకు ఆస్కారం లేదని ఎమ్మెల్యే తెలిపారు.ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల, సన్న బియ్యం పంపిణీ, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల అందిస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, తహసీల్దార్ రామచందర్ రావు,రైతులు, ప్రజాప్రతినిధులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది



**ఎల్లారెడ్డిపేట మే 7 (ప్రజా జ్యోతి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసినా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వలన ఐకెపి కొనుగోలు కేంద్రాలలో వడ్లు కొంత తడిసిన మాట వాస్తవమేనని అయినప్పటికీ రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు వడ్లు మొలకెత్తిన సరే కొనుగోలుకేంద్రాల ద్వారా సేకరించి అవసరమనుకుంటే గోదాములలో నిలువ చేయడానికి ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.

ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారిని ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని దొమ్మాటి నర్సయ్య తెలిపారు.

## హనుమాన్ జయంతికి ముస్తాబవుతున్న భక్తాంజనేయస్వామి ఆలయం

**కాంగ్రెస్ యువజన నాయకులు పాతకాల ప్రవీణ్**



**జమ్మికుంట,మే07( ప్రజాజ్యోతి ):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపూర్ 15వ వార్డ్ లో హనుమాన్ జయంతి సమీపిస్తున్న సందర్భంగా భక్తంజనేయ స్వామి ఆలయం కి కలర్స్ వేస్తూ విద్యుత్ దీపాలతో ముస్తాబు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు యువజన నాయకులు పాతకాల ప్రవీణ్ తెలిపారు.. భవిష్యత్ లో కూడా దేవాలయం అభివృద్ధి కి,15వార్డు అభివృద్ధి కి జిల్లా మంత్రి సహకారం తో కృషి చేస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో 15 వార్డు అధ్యక్షులు సురేష్, రమేష్,రాకేష్, రాజు కుమార్, సంతోష్,నవీన్, సునీల్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట,మే07( ప్రజాజ్యోతి ):** ప్రపంచ క్రీడా దినోత్సవం సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తా లో సీనియర్ క్రీడాకారులు కేక్ కటింగ్ చేసి ఘనంగా ప్రపంచ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు.. ముఖ్య అతిథిగా సీనియర్ జాతీయ హాకీ క్రీడాకారులు మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. 4దశాబ్దాలుగా నియోజకవర్గంలో ఉన్న క్రీడాకారులు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ఎన్నో పతకాలు సాధించిన ఘనత ఉందన్నారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారికి ఎల్లవేళలా మా సహాయ సాకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం జాతీయ క్రీడాలరులైనా రాం రాజా బాబు, అంబాల ప్రభాకర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాం శ్రీనివాస్, డి కె స్వామి, కుమార్, ఎగిత అశోక్, గండికోట సమ్మయ్య, రామ్ శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, కొలుగూరి సురేష్ ,నరేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




## పామ్ ఆయిల్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు




**ఇల్లందకుంట,మే07( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలం బూజునూరు రైతు వేదిక నందు రైతులకు మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ ఆధ్వర్యంలో లోహియా ఎడబుల్ ఆయిల్ కంపెనీ సహకారం తొ అవగాహన సదస్సు నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా డివిజన్ ఉద్యానవన అధికారి మంజువాణి హాజరై మాట్లాడుతూ.. పామ్ ఆయిల్ తో పాటు ఉద్యానవన పంటలో ఉన్నటువంటి సబ్సిడీ ల గురించి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో ప్రతి రైతు ఆధార్ కార్డు నెంబర్, మొబైల్ నెంబర్ తో నమోదు ప్రక్రియ ప్రారంభించారు.ఇందులో భాగంగా ప్రతి రైతు తన ఆధార్ కార్డు నెంబర్, మొబైల్ నెంబర్ తీసుకొని ఆ మండలంలోని రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రాకేష్ , లోహియా ఎడబుల్ ఆయిల్ కంపెనీ అధికారి రైతులు పాల్గొన్నారు.

## పాకిస్థానీలు వెంటనే భారత్ ను వీడాలి

**కొనరావుపేట: మే.7.(ప్రజా జ్యోతి)** భారత్ లో ఉన్న పాకిస్తాన్ జాతీయులు తక్షణమే భారతదేశం నుండి వెళ్లిపోవాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ కొనరావుపేట తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ




కాశ్మీర్ లోనీ పహల్గాం లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి మారణకాండ సేపద్యంలో హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ సేపద్యంలో భద్రతా కారణాల వల్ల కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయలకు అన్ని రకాల విసాలను రద్దు చేసిందని వారిని వెంటనే భారతదేశం నుండి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు భారత్ లో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసిందని అన్నారు పాకిస్తాన్ జాతీయులు అనాధికారిగా ఉంటే వారిని గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మాట్లాడారు అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఇంటిని తనిఖీ చేయాలని కోరారు ఇందులో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం సురేందర్ రావు జింక వెంకటి బైరగోని సురేష్ సుధాకర్ తీగల రవీందర్ వెలిశాల రవీందర్ తీగల జయశ్రీ దుర్గం తిరుపతి మధు జితేందర్ రెడ్డి దిలీప్ విజయ్ తదితరులు ఉన్నారు.

## మళ్లీ ఒక్కచోట... గతాన్ని పలకరించిన వేళ

**- 32 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనం**

**రామగిరి, మే 07 (ప్రజాజ్యోతి) :**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని జడ్. వి . హెచ్. ఎస్ పాఠశాలలో 1993-94 విద్యాసంవత్సరంలో చదివిన విద్యార్థులు 32 ఏళ్ల తర్వాత మళ్లీ ఒక్కచోట చేరారు. సెంటినరీ కాలనీలోని



సాయిరాం గార్డెన్ వేదికగా బుధవారం ఈ ఆత్మీయ సమ్మేళనం జరగింది. ఒకటి నుంచి పదో తరగతి వరకు కలిసి చదివిన సహపాఠులు చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. బడి రోజుల సంస్మరణలు, అప్పటి కష్టసుఖాలు, మాస్టార్ల గుణపాఠాలు మొదలైనవన్నీ వారిలో ఉద్వేగాలను రేకెత్తించాయి. అప్పటి క్రమశిక్షణ జీవితానుభవాలాలో ఇప్పటికీ ప్రభావం చూపిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా తమకు బోధన చేసిన గురువు గణపతి శర్మను ప్రత్యేకంగా సన్మానించారు. ఆయన సేవలకు కృతజ్ఞతగా శాలువాతో సత్కరించారు. పలు జిల్లాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కలిసికట్టుగా భోజనంతో ఈ వేడుక ముగిసింది. వచ్చే సంవత్సరంలో మరింత విస్తృతంగా సమ్మేళనం పై నిర్వహించాలని వారు నిర్ణయించారు.

## ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఇంటర్ విద్య ఉచితం

**చొప్పదండి, మే 7(ప్రజా జ్యోతి):** సదిశ ఫౌండేషన్ ప్రతిభగల విద్యార్థులకు ఇంటర్ విద్యను ఉచితంగా అందిస్తోంది. గత పది సంవత్సరాలుగా మూడు రాష్ట్రాల్లోని ఆరు జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ



తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారు. టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రముఖ కార్పొరేట్ కాలేజీలో ఇంటర్ రెండు సంవత్సరాలు చదువుకునే ఫీజు, హాస్టల్ వసతిని పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు. ఇందులో భాగంగా సదిశ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ 2024 నవంబర్లో నిర్వహించారు. ఈ పరీక్షలో కరీంనగర్ వరంగల్ ఖమ్మం జోన్లో ప్రథమ స్థానంలో 46 మంది విద్యార్థులు నిలిచారు. వీరిని ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రముఖ కళాశాలలో చేర్పించినట్లు సదిశ ఫౌండేషన్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, నవీన్ రెడ్డి, ప్రవీణ్ ,జోన్ ఇన్చార్జులు పవన్, రవి, నరేంద్ర సింహ, సతీష్ తెలిపారు. కాగా ప్రతిభ కలిగిన ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తున్న సతీష్ ఫౌండేషన్కు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

## ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలి

**టి బి జి కే ఎస్ అధ్యక్షులు మిర్యాల**

**గోదావరిఖని , మే 7 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా అన్ని కార్మిక సంఘాలు ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణి పరిరక్షణ కార్మికుల హక్కులను కాపాడుకోవాలంటే ఖచ్చితంగా సమ్మెను విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇప్పటికైనా కేంద్రం స్పందించి వేలంతో సంబంధం లేకుండా నామినేషన్ పద్ధతిలో తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలని,కంపెనీలో ప్రైవేటీకరణను ఆపాలని,ప్రతి ఉద్యోగికి 250 చదరపు గజాల విస్తీర్ణంలో సింగరేణి భూమిలో ఇళ్ల స్థలాలను కేటాయించాలని, హెచ్ బి ఎల్ ఐ ఆర్ ఎస్ పరిమితిని రూ.10 లక్షల నుండి రూ.30 లక్షలకు పెంచాలని,నాలుగు కార్మిక కోడ్ల రద్దు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం,ఇతర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుండి సింగరేణికి పెండింగ్లో ఉన్న దాదాపు రూ.40వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని,కారుణ్య ఉద్యోగ సమస్యలలో విజిలెన్స్ జోక్యాన్ని పరిమితం చేయాలని,2016 జనవరి1 నుండి రూ.20 లక్షల గ్రాట్యుటీ మొత్తాన్ని చెల్లించాలని,పేర్లలో లోపాలను పరిష్కరించి మారుపేర్ల కేసులను పరిష్కరించాలని,కోల్ ఇండియా అండ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్లకు అనుగుణంగా పెర్క్లపై ఆదాయపు పన్ను రీయంబస్ చేయాలని,అనారోగ్య సెలవులను నగదుగా మార్చాలని,కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.26వేలు కనీస వేతనాల చెల్లించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సమ్మెను దేశవ్యాప్తంగా ఉధృతం చేస్తామని రాజిరెడ్డి హెచ్చరించారు విలేకరుల ఈ సమావేశంలో నాయకులు నూనె కొమురయ్య,మాదాసు రామ్మూర్తి,పర్లపల్లి రవి,రాజేశం,పోలాడి శ్రీనివాస్,సురేందర్,అప్సర్ పాషా, రోడ్డ సంపత్,జనగామ మల్లేష్,నూతి రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## అన్ని అనుమతులు ఉన్న మతోన్మాదం అడ్డుకుంది

**నిర్మాణంలో ఉన్న చర్చిని అడ్డుకున్న భాజపా నాయకులు**

**ఎల్లారెడ్డిపేట మే 7 (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో అన్ని అనుమతులతో చర్చి నిర్మాణం చేపట్టి నిర్మాణం పనులు సగం పూర్తి అయిన తర్వాత భారతీయ జనతా పార్టీకి చెందిన కొందరు నాయకులు నిర్మాణంలో ఉన్న చర్చి బిల్డింగ్ వద్దకు చేరుకొని బెదిరింపులకు గురిచేస్తూ చర్చి నిర్మాణం పనులను వెంటనే ఆపివేయాలని దురుసుగా వ్యవహరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి అనుమతులు ఉన్నాయని చెప్పిన నిర్మాణం నిలిపివేయాలంటూ గ్రామపంచాయతీ కార్యదర్శిపై కూడా దురుసుగా ప్రవర్తించినట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకోగా వారిపై కూడా అనుచితంగా వ్యవహరించినట్లు వీడియోలలో స్పష్టంగా కనిపిస్తుంది.. దీనిపై క్రైస్తవ సంఘాల నాయకులు ఆగ్రహం



వ్యక్తం చేస్తూ నిర్మాణాన్ని ఆడుకున్న వారిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. పట్టణాలు గ్రామాలలో ప్రశాంతమైన వాతావరణం ఉన్నప్పుడు కొందరు మతోన్మాదులు ఇలాంటి మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఇలాంటి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


## గురుకులంలో సీట్ సాధించిన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ హరిప్రసాద్..

**ముత్తారం మే ,07 (ప్రజా జ్యోతి):** బుధవారం రోజు మండలంలోని జిల్లెల్లపల్లి పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును సందర్శించిన ముత్తారం మండల విద్యాధికారి ఎన్. హరిప్రసాద్, ఈ కార్యక్రమన్ని విద్యార్థులందరూ చక్కగ ఉపయోగించుకొవలన్నరు.వాలంటీర్లు ఆటలు, ఇంగ్లిష్, గణితం, తెలుగు,



చిత్రాలేకనం లో మెలకువలు నేర్పిస్తారు అని తెలిపారు అనంతరంఇటీవల విడుదలైన గురుకుల ఫలితాలలో సీట్ సాధించిన 6 గురు విద్యార్థులు శ్రీనిధి, రిచిత, రిత్విక్, అరుణ్, అభినాష్,కార్తీక్ లను మరియు ప్రధానోపాధ్యాయులు కుల్ల రాజేందర్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మంపల్లి ప్రధానోపాధ్యుడు దుస మల్లయ్య, వాలంటీర్ మమత పాల్గొన్నారు.

---



## అన్నమయ్య కీర్తనల విజేతలకు బహుమతులు

**చొప్పదండి, మే 7(ప్రజా జ్యోతి):** కరీంనగర్ సప్తగిరి కాలనీ కోదండ రామాలయం ప్రాంగణంలో నిర్వహించిన అన్నమయ్య కీర్తనల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ పోటీల్లో సూపర్ సీనియర్స్ విభాగంలో చొప్పదండికి చెందిన ప్రముఖ గాయకుడు వడ్లూరి సుధాకర్ కు తృతీయ బహుమతి లభించింది. దీంతోపాటు ప్రశంసా పత్రం, బాలాజీ కండువా అందించారు.

ఈ కార్యక్రమంలో పది జిల్లాల నుండి 200 మంది పాల్గొన్నారు. ఏడు సంవత్సరాల నుండి 75 సంవత్సరాలు ఉన్నవారు కీర్తనలు పాడి ప్రేక్షకులను అలరించారు. కాగా సూపర్ సీనియర్స్ విభాగంలో బహుమతి సాధించిన వడ్లూరు సుధాకర్ ను పలువురు అభినందించారు.

# భారత్ దేశంలో ఉన్న పాకిస్తానీలను వెల్లగొట్టాలని తహసిల్దార్ కు బిజెపి వినతి

**బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే ఐదు:** భారత దేశంలో ఉన్న పాకిస్తాన్ దేశీయులను వెంటనే పంపించాలని బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో తహసిల్దార్ జగదీశ్వరరావుకు మంగళవారం రోజున వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు కుమార్ మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీధర్ కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు చిర్లంచ తిరుపతి బీజేవైఎం మండల అధ్యక్షుడు పూరెల్ల దిలీప్ బిజెపి పార్టీ నాయకులు దాసరి కృష్ణ కారుపాకల శంకర్ కొమ్ము రాజేందర్ మహేందర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యుల కులదైవం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

**ముత్తారం మే ,07 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని బుధవారం రోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆర్యవైశ్యుల కులదైవం అయిన కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా వైభవోపేతంగా వాసవి దేవి జయంతి వేడుకలు మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద జయంతి వేడుకలను ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అమరేందర్రావు, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అనంతుల సంతోష్, ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్, ఎల్లంకి సత్యనారాయణ బీరవెల్లి మురళీధర్ మల్యాల వెంకట రాజం, కోటగిరి మారుతి, కోటగిరి అంజి ప్రసాద్, ఎల్లంకి రాజు, కోటగిరి సంతోష్ తదితరులున్నారు.



# అవినీతి దందాలపై సింగరేణి ఉక్కు పాదం

**-9491144104 నంబర్ కు సమాచారం ఇస్తే తగిన చర్యలు**


**-ఫిర్యాదులు గోప్యంగా ఉంచుతాం**

**-సింగరేణి యాజమాన్యం**



**గోదావరిఖని , మే 7 (ప్రజా జ్యోతి):** సింగరేణిలో అవినీతి దందాలపై యాజమాన్యం ఉక్కు పాదం మోపనుంది.ఇందుకోసం తగిన చర్యలు చేపట్టనుంది. అవినీతి,అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వాలని యాజమాన్యం కోరింది.ఈ మేరకు సింగరేణి ఒక ప్రకటన విడుదల చేసింది.మెడికల్ బోర్డు ప్రక్రియలో అన్ ఫిట్ చేయిస్తామని,బదిలీలు జరిపిస్తామని,కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యుటేషన్లు,ఇంటర్నల్,ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది.అవినీతికి పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని తేల్చిచెప్పింది.మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్,ఏసీబీ కి అందించాలని,సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణ కల్పిస్తామని,వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది.ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం ఇస్తామని ప్రకటించింది.శ్రమకు మారుపేరుగా నిలుస్తూ దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరి వేశామని,అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన,వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలుపాలని,వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించింది.అమాయక కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని,కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది.అవినీతి చర్యలకు పాల్పడే వారిని,వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం హెచ్చరించింది.అవినీతికి బలైన బాధితులు,లేదా దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైనా,ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలుపాలని,ఫిర్యాదుదారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాకుండా వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది.సింగరేణిలో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు,ఆధారాలు ఇచ్చిన వారికి రూ.10 వేల పారితోషకం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది.అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని,ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానియొద్దని హితవు పలికింది. ఏరియాల్లో,గనుల్లో,డిపార్ట్ మెంట్ లో సింగరేణి ఉద్యోగులు,అధికారులు,లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు, ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది. అవినీతిని,అక్రమాలను కూకటివేళ్లతో పెకిలించడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని,సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని,సమాచారం అందించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే,ఏ హోదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది.గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది.చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది.ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.సింగరేణిని అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.కొత్తగూడెం విజిలెన్స్ శాఖ ఫోన్ నంబర్ 94911 44104 కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి vig@scclmines.com కు సమాచారం ఇవ్వాలని సూచించింది.

# వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో చల్మెడ



**కొనరావుపేట:మే.7(ప్రజా జ్యోతి):**మండలం లోని మర్తనపేట గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు వారి వెంట సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, సెస్ వైస్ ప్రెసిడెంట్ దేవరకొండ తిరుపతి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య మాజీ ఎంపీపీ ఎదురు గట్ల, చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ వంశీ కృష్ణ వైశ్య సంఘం మండల అధ్యక్షులు సిద్దంశెట్టి శ్రీనివాస్ గుప్తా, పొట్లపెల్లి గోపాల్ రావు మల్లేష్ గౌడ్, పర్శరాములు, శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రైన్ కింద పడి యువకుని ఆత్మహత్య



**జమ్మికుంట, మే7 (ప్రజాజ్యోతి ):** ఇంటర్ సిటీ ట్రైన్ కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జమ్మికుంట రైల్వే స్టేషన్ లో చోటుచేసుకుంది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన దార మొగిలి – రాజేశ్వరి దంపతుల కుమారుడు ధార ఐలేష్ ( 25 ) సికింద్రాబాద్ వెళ్తున్న ఇంటర్ సిటీ ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.. ఉదయం నుండి ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు వాట్సప్ లో స్టేటస్ పెట్టుకున్నట్లు మిత్రులు తెలిపారు.. యువకుని మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# మురళీధర్ రావు సేవలు మరువలేనివి

**మాజీ సర్పంచ్ దన్నయక్ దామోదర్ రావు**



**సుల్తానాబాద్, మే 7 ( ప్రజా జ్యోతి):** స్వాతంత్ర సమరయోధులు రజాకారుల కు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి గట్టేపల్లి మురళీధర్ రావు అని మాజీ సర్పంచ్ దన్నయక్ దామోదర్ రావు అన్నారు. బుధవారం గ్రామంలో మురళీధర్ రావు విగ్రహం ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామస్తులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, మురళీధర్ రావు గ్రామం తో పాటు రాష్ట్రానికి ఎనలేని సేవలందించారన్నారు. అన్ని రకాల విద్యలతో పాటు జలస్తంభన విద్య తో పాటు విలువిద్యలు నేర్చుకొని ఎంతోమంది అక్రమార్కుల గుండెల్లో నిద్రపోయినట్టు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కోడి కనకయ్య, జానా మధురయ్య, బండ శంకర్,బండారి లక్ష్మణ్, కృష్ణమూర్తి, సాయబలి,వాజిద్ ల తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



**జగిత్యాల్ టౌన్,మే 7, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల పట్టణంలోని రామ్ బజార్ లోని వాసవి మాత ఆలయంలో వాసవి మాత జయంతి సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, ఉత్సవమూర్తికి పల్లకి సేవ, ఫల పంచామృత అభిషేకం, వసంత రుతువులో లభ్యమయ్యే, ఆమ్ర, పలరసాభిషేకం, దాదాపు 500 మంది సామూహిక కుంకుమార్చన లో పాల్గొన్నారు. సభాపతి బ్రహ్మశ్రీ తిగుల్ల విషు శర్మ కుంకుమార్చన ఘనంగా జరిపించారు అనిసామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు . కార్యక్రమం అనంతరం మహా అన్నప్రసాదం వితరణ చేశారు . సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్న సువాసిన్లకు లక్కీ డ్రా ద్వారా 11 మందిని ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గం, మాతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఆర్మీ అధికారికి సన్మానం

**కోరుట్ల మే 07 ప్రజాజ్యోతి ప్రతినిధి**



కేరళ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కోరుట్ల ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ అధికారి మల్లేష్ యాదవ్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అన్నం అనిల్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలైనా అర్పించాడనికి సిద్ధమై, ఆర్మీలో చేరి పదిహేడు సంవత్సరాలుగా దేశం కోసం అహర్నిశలు కృషి చేసి రిటైర్ అయిన మల్లేష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండేటి రాజశేఖర్, చింతకింది శేఖర్, బట్టు సునీల్, ఆడెపు వెంకన్న, కరణ్ సింగ్, గిన్నెల విద్యాసాగర్, ఎక్కాల్ దేవి రవి, రఘు, గుండేటి ఆనంద్, ప్రవీణ్, శంకర్, రమేష్, కోనేటి వెంకటేష్, కొత్తరాజు,గిరిదర్ వాకర్స్ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా సంకు సుధాకర్ జన్మదిన వేడుకలు

**100 మంది మహిళలకు చీరెలు పంపిణీ**



**కోరుట్ల మే 07 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు, ముంబై ఆంధ్ర మహాసభ మాజీ అధ్యక్షులు, కాశీ పద్మశాలి అన్నసత్రము సెక్రెటరి సంకు సుధాకర్ 61,వ జన్మదిన వేడుకలు పట్టణంలోని పద్మశాలి కళ్యాణ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న 100 మంది మహిళలకు సంకు సుధాకర్ చీరెలు పంపిణీ చేశారు. అనంతరం విందు భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు, ముంబై పద్మశాలి సంఘ కార్యవర్గం, పద్మశాలి రాష్ట్ర జిల్లా నాయకులు, పట్టణ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారస్థులు, పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన అభిమానులు, బంధువులు, కుటుంబ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- మెట్ పల్లి, కోరుట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ**

**కోరుట్ల మే 07 ప్రజాజ్యోతి ప్రతినిధి**




పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం మెట్పల్లి, కోరుట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పి రాములు, సి.ఐ అనిల్ కుమార్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, శ్రీకాంత్ లు ఉన్నారు.

# అక్రమ వలసదారులను తరలించాలి

**ఆర్డిఓకు విజ్ఞప్తి చేసిన బిజెపి నాయకులు**

**కోరుట్ల మే 07 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ విదేశీయులను గుర్తించి వారి దేశాలకు పంపించాలని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కోరుట్ల ఆర్డిఓకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ఇటీవల పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుండి అక్రమంగా ప్రవేశించిన వలసదారులు ఉన్నారన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయని అన్నారు. వీరి వల్ల భవిష్యత్తులో భద్రత సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి వెంటనే స్పందించి వలసదారులుగా వచ్చి అక్రమంగా నివాసముంటున్న విదేశీయులను గుర్తించి వారి గుర్తింపు పత్రలను విచారణ చేసి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని వారిని సొంత దేశాలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సిరియస్ గా విషయాన్ని పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, జిల్లా



నాయకులు ఇందూరి తిరుమల వాసు, సుదవేనీ మహేష్, అధ్యక్షులు ఎర్ర రాజేందర్, ఓల్లోజి నగేష్, సాడిగే మహేష్, కలాల సాయి చంద్, మేకల గణేష్, దమ్మ సంతోష్, మండల నాయకులు రాజేందర్ రెడ్డి, ప్రశాంత్, రాహుల్ గౌడ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుద్ధ పూర్ణిమ మహోత్సవాన్ని విజయవంతం చేద్దాం

**ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**




**కోరుట్ల మే 07 ప్రజాజ్యోతి ప్రతినిధి**

ప్రపంచ మానవాళి చరిత్రలో అత్యంత గొప్ప ఆద్యాత్మిక గురువు తథాగత గౌతమ బుద్ధుడి జన్మదినం వైశాఖ పౌర్ణమి సందర్భంగా ఈనెల12,వ తేదీన మెట్పల్లిలో నిర్వహించనున్న బుద్ధ పూర్ణిమ మహోత్సవమును విజయవంతం చేద్దామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డి, వుయ్యాల నర్సయ్యలతో పాటు నిర్వహాకులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి మహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ బుద్ధ భగవానుని జ్ఞానాన్ని 84 వేల స్థూపాలపై చెక్కించి అనేక శిలశాసనాల ద్వారా వ్యాప్తి చేశారని సమత, ప్రజ్ఞ, కరుణ ద్వారా కామ, క్రోధ, లోభ, అసూయ ద్వేషాలను జయించే సత్యాన్ని గ్రహించిన మౌర్య చక్రవర్తి అశోకుడు, విశ్వజ్ఞాని బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ లు బౌద్ధం స్వీకరించారని స్వేచ్ఛ, సమానత్వం, సోదరబావంను ప్రభోదించేది బౌద్ధమని కొనియా డారు. ఈ కార్యక్రమంలో నవయాన బుద్దిస్ట్ సొసైటీ అధ్యక్షులు దయ్య రఘువీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, ఎన్‌ఎచ్ఎఫ్ అధ్యక్షులు షాహేద్ మహ్మద్ షేక్, అఫీస్, అంబేద్కర్ సంఘాల డివిజన్ అధ్యక్షులు వుయ్యాల శోభన్, మాల మాదిగ కుల సంఘాల అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్, శనిగారపు రాజేష్, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్, నాయకులు గౌరుమంతుల సత్తయ్య, నీరటి నరేందర్, సామల్ల వేణు, గాలి నరేష్, మారంపల్లి నర్సయ్య, ముత్తయ్య, రాజయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**వాజేడు, మే 07, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగా మండలంలోని టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా కార్యక్రమంలో పాల్గొని, వాజేడునాగారం నుండి పాయబట్ల గ్రామం వరకు బీ.టి రోడ్డు నిర్మాణం, వాజేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఏడ్జర్లపల్లి గ్రామం నుండి ముత్తారం వరకు బీ.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 లక్షల వ్యాయంతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనాన్ని ప్రారంభించినారు. అనంతరం కొంగాల గ్రామంలో 57 మందికి, వాజేడునాగారం గ్రామంలో 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని, గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని, రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని, నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం భద్రాచలం నియోజకవర్గ శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు మండలంలో అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశలవారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని, వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లులు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని, 15 ఇండ్లు గ్రౌండ్ నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని, ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని, ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐటీడీఏ పీఓ చిత్రమిత్రా, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, తదితర శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా అమలు చేయాలి**

**- రంగాపురం గ్రామ కమిటీ సభ్యులకు సురేష్ దిశ నిర్దేశం**

**కొడకండ్ల రూరల్ ,మే 7 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షులు సురేష్ నాయక్ సూచించారు.బుధవారం మండలంలోని రంగాపురం గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గ్రామ ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా అమలు అయ్యే విధంగా కమిటీలు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధర్మారం బిక్షపతి, మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల



యాకేష్ యాదవ్ ,పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ ఐతరాజు, కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మధురం రవీందర్, రాజు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం తో అన్నదాతలకు తీవ్ర నష్టం



**జగిత్యాల మే 07 (ప్రజా జ్యోతి)** జగిత్యాల జిల్లాలో కురిసిన భారీ వర్షం కారణంగాజగిత్యాల, చలగల్' మోరపెల్లి' తాటిపెల్లి' తదితర గ్రామాల్లో కల్లాలో ఉన్న ధాన్యం తడిసింది అకాల వర్షం తో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి పోయింది అకాల వర్షాలు వలన అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సంబరాలు

**జగిత్యాల టౌన్ 07 (ప్రజా జ్యోతి)**



భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో బాణసంచా, పేల్చి మోదీ గారికి పాలాభిషేకం మరియు సీట్ల పంపకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ నగర అధ్యక్షులు జిట్ట వేణి అరుణ్ కుమార్ జగిత్యాల జిల్లా సహా కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్ జిల్లా కోశాధికారి మామిడాల రాములు భజరంగ్ దాల్ కన్వీనర్ పాదం మహేందర్ విశ్వ దుర్గం కృష్ణ స్వయం సేవకులు బిజెపి సీనియర్ నాయకులు హిందూ సంఘాలు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

**జగిత్యాల టౌన మే 7 ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు తేదీ 12.05,2025 నాడు జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూ లు నిర్వహించడం. జరుగుతుందని, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి సత్తమ్మ తెలిపారు.కె.ఎల్ గ్రూప్, హైద్రాబాద్ సంస్థలో గల పిక్కింగ్, ప్యాకింగ్, సార్టింగ్ ఖాళీల కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది.వీటి కోసం 10వ తరగతి నుండి డిగ్రీ అర్హులు, ఇంగ్లీష్ పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.ఆసక్తిగల అభ్యర్థులు ఇంటర్వ్యూ హాజరు కావాలని ఉపాధి కల్పన అధికారిణి సత్తమ్మ సూచించారు.

## ఎల్ఆర్ఎస్ గడువు...(మొదటిపేజీ తరువాయి)

జిల్లా వ్యాప్తంగా వచ్చిన 25,514 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 6.393 మంది తమ ప్లాట్లను క్రమబద్దీ కరించుకున్నారు. తద్వారా 25 కోట్ల 27 లక్షల రూపా యల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు జమ అయ్యింది. జిల్లాలో వచ్చిన దరఖాస్తుల్లో పంచాయతీల్లో 5,777 దరఖాస్తులు రాగా, 4,925 దరఖాస్తులకు అధికారులు ఆమోదం తెలపగా, 1243 మంది 3 కోట్ల 66 లక్షల రూపాయల ఫీజు చెల్లించారు. రామగుండం మున్సి పల్ కార్పొరేషన్లో 7,092 దరఖాస్తులకు గాను, 4,516 దరఖాస్తులను ఆమోదించగా, 1,425 మంది 8 కోట్ల 11 లక్షల రూపాయల రుసుం చెల్లించారు. మంథని మున్సిపాలిటీలో 904 దరఖాస్తులకుగాను 834 దరఖా స్తులకు ఆమోదం తెలిపారు. 263 మంది 83 లక్షల రూపాయల రుసుం చెల్లించారు.